# రాజీవ్ విద్యామిషన్, ఆంధ్రప్రదేశ్
# సంగ్రహణాత్మక మదింపు / సమ్మేటివ్ అసెస్‌మెంట్ - I
# నమూనా ప్రశ్నపత్రం - 2013 - 14
# తెలుగు

సమయం : $2^{1/2}$ గII

విద్యార్థి పేరు : ......................  తరగతి : 4వ తరగతి

క్రమ సంఖ్య : ........................  మార్కులు : 50

| సామర్థ్యం | వి.ప్ర- I | వి.ప్ర-II | వి.ప్ర- III | వి.ప్ర-IV | వి.ప్ర- V | వి.ప్ర-VI | వి.ప్ర- VII | మొత్తం మార్కులు |
|---|---|---|---|---|---|---|---|---|
| మార్కులు | | | | | | | | |
| గ్రేడు | | | | | | | | |

---

## I. చదవడం:

1. కింది పేరా చదవండి. ప్రశ్నలకు సమాధానాలు రాయండి. 5x1=5 మార్కులు

మహారాజు ఆశ్చర్యంతో "ఈ ముక్కు పచ్చలారని ముద్దు బాలుడు ఎంత ప్రతిభావంతుడు. నాకు ఇటువంటి బుద్ధిమంతుడే మహామంత్రిగా కావాలి" అని మనసారా కోరుకున్నాడు. అనంతరం ఆయన ఆ బాలుణ్ణి చూస్తూ "నీ ప్రతిభ అనన్య సామాన్యం. ఇదిగో ఈ బంగారు ఉంగరాన్ని ఈ ఉన్నత రత్నపీఠం మీద పెడుతున్నాను. నీవు నిలబడిన చోటు నుండి ఇక్కడి దాకా ఉన్న పట్టుతివాచీ పై పాదం పెట్టకుండా వచ్చి ఉంగరం తీసుకోవాలి. బయలుదేరిన చోటుకి తిరిగి వెళ్ళాలి. ఇలా చేయగలిగితే ఈ సువర్ణాంగుళీయకమే నీకు అధికార చిహ్నంగా భాసిస్తుంది" అని పలికాడు.

అ) పై పేరాలో "ఇతరులకు సాధ్యం కానిది" అని అర్థం వచ్చే పదాన్ని గుర్తించండి. రాయండి.

ఆ) పై పేరా ఏ పాఠం లోనిది?

ఇ) ఏ సందర్భంలో ఈ పరీక్ష పెడుతున్నారు?

ఈ) పై పేరాలోని ప్రతిభావంతుడైన బాలుని పేరేమి?

ఉ) పై పేరాకు శీర్షిక పెట్టండి.

1. కింది పదాలు చదవండి. గేయం ఆధారంగా వాటిని జతపరచి రాయండి.

5x1=5 మార్కులు

| | |
|---|---|
| మూడు రంగుల తోడి | జాతీయ జెండా |
| చక్కగా పాలించు | వెలసిన జెండా |
| విశ్వ మోహనముగా | ముచ్చట గూడి |
| తోడు నీడయి | వెలిగిన జెండా |
| వీర భారత జాతి | ధర్మ చక్రమ్ము గూడి |

## II. రాయడం (స్వీయరచన):

1. కింది వ్యాస రూప ప్రశ్నలలో ఏదేని ఒకదానికి పది వాక్యాలలో సమాధానం రాయండి.

5x1=5 మార్కులు

అ) "ఇప్పుడంతా ప్లాస్టిక్ యుగమే బాబూ" అని కాగితపు సంచి అంది కదా! ఈ పరిస్థితిని మార్చాలంటే మనమేం చేయాలో రాయండి.

ఆ) అందరినీ తనవారుగా మంచివాడు భావిస్తాడు. మీరు మీ తరగతిలో ఉన్న వారందరితో ఎలా ఉంటారు? ఎందుకు అలా ఉంటారో రాయండి.

2. కింది లఘు ప్రశ్నలకు ఒకటి లేదా రెండు వాక్యాలలో సమాధానాలు రాయండి.

5x2=10 మార్కులు

అ) వినాయక చవితి మతసామరస్యానికి ప్రతీక. ఎందుకంటే?

ఆ) కల రాక ముందు ప్రజ్ఞ ఏం చేసింది?

ఇ) సాధన చేస్తే ఏ పనులైనా నెరవేరతాయా? ఎలాగో చెప్పండి.

ఈ) ఉంగరం పరీక్షలో తిమ్మరుసు నెగ్గిన తరువాత మహారాజు తిమ్మరుసును ఉద్దేశించి ఏమన్నాడు?

ఉ) వాన కురిసేటప్పుడు మీకు ఎలా ఉంటుందో రెండు వాక్యాలు రాయండి.

## III. సృజనాత్మకత: కింది వానిలో ఏదేని ఒక దాని గురించి రాయండి.

1x5=5 మార్కులు

1. సూది కథలో సూదిని జారవిడిచి శిష్యుడు తాటి మొద్దు తెచ్చిన సందర్భంలో గురువుగారికి, శిష్యులకు మధ్య సంభాషణను వివరించి రాయండి.
2. కింది గేయాన్ని పొడిగించండి.

   కోకిలమ్మ పాడగలదు

   జాతీయ గీతం

   కొండ కోన వాగు పాడు

   సంస్కృతి గీతం

   ..............................

   ..............................
3. నీకు నచ్చిన పద్యం ఏది. దాని భావానికి తగిన కథను క్లుప్తంగా రాయండి.

## IV. పదజాలం:

5x1=5 మార్కులు

1. కింది వాటికి తగిన సమాధానాలు రాయండి.

   కింది వాక్యంలో గీత గీసిన పదం యొక్క అర్థంతో మరొక వాక్యం రాయండి.

   అ) రంజాన్ మాసంలో పేదలకు దానధర్మాలు <u>విరివిగా</u> చేస్తారు.

   ______________________________________________

   ఆ) కింది వాక్యంలో గీత గీసిన పదం యొక్క వచనాన్ని మార్చి తిరిగి వాక్యం రాయండి.

   తినగా తినగా <u>వేపాకు</u> తియ్యగా ఉంటుంది.

   ______________________________________________

   ఇ) నీకు తెలిసిన ఏదైనా ఒక జంట పదాన్ని సొంతవాక్యంలో రాయండి.

   ______________________________________________

ఈ) కింది పదాలను చదవండి.

సంయుక్తాక్షర పదం కింద గీత గీయండి.

సన్నివేశం విషవాయువులు తిమ్మరుసు భాగ్యనగరం

ఉ) కింది పదాలను వరుస క్రమంలో ఉంచి రాయండి.

పాలు నెయ్యి పెరుగు వెన్న

**V. భాషాంశాలు:** కింది వాటికి తగిన సమాధానాలు రాయండి

1. కింది వాక్యంలో విశేషణ పదాన్ని గుర్తించి గీతగీయండి. (1 మార్కు)

   ఆకాశంలో నల్లని మబ్బులు కమ్ముకున్నాయి.

2. కింది వాక్యంలో క్రియాపదం కింద గీత గీయండి. (1 మార్కు)

   పిల్లి రకరకాల వంటలు వడ్డించింది.

3. కింది వాక్యాలు చదవండి (. , ?) గుర్తులను సరైన చోట ఉంచండి. (3 మార్కులు)

   నిన్న నీవు చరణ్ పాఠశాలకు ఎందుకు రాలేదు అని విమలారాణి టీచర్ ప్రశ్నించింది